# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య



www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 29
జూన్ 2024 , పేజీలు 06



### విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు

# మెరుగైన వసతులు కల్పించాలి

**◆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, తరగతుల వారీగా విద్యాబోధన, క్రీడలు, హాజరు, ఉత్తీర్ణత శాతం, ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో సబ్జెక్టుల వారీగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. పరిసరాలు బాగుండి, నాణ్యమైన విద్యా బోధనా ఉంటేనే విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటారని అన్నారు. ప్రతివిద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప గుర్తింపు తీసుకురావాలని కోరారు. విద్యతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన వసతులు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రమును సందర్శించి పిల్లలకు ప్రతిరోజు గ్రుడ్డు, పాలు, పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కేంద్రంలో శుభ్రత పాటించాలని, ప్రతి చిన్నారి ఎత్తుకు తగిన బరువు ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్, మేజర్ రిపేర్లు, బాలికల కోసం మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ వంటి పనులు, చేపట్టవలసిన పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### మ్యూజియం సందర్శనతో

# సాంస్కృతిక, చారిత్రాత్మక జ్ఞానం

**- సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 జూన్ సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం సందర్శనతో విద్యార్థులకు సాంస్కృతిక, చారిత్రాత్మక జ్ఞానం విస్తరించి విద్యా ప్రయోజనాన్ని అందించిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 50 విద్యార్థిని, విద్యార్థులను హైదరాబాద్ లోని సాలార్ జంగ్ మ్యూజియం సందర్శనకు తీసుకువెళ్లి ఒక రోజంతా మ్యూజియంలో ప్రదర్శించబడిన కళ,



పురావస్తు వస్తువులను చూపించి వాటి వివరాలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు మ్యూజియంకు వచ్చిన ఇతర సందర్శకులతో మాట్లాడి వారి విలువైన అనుభవాన్ని పొందారని, ఈ పర్యటనతో విద్యార్థులలో సాంస్కృతిక, చారిత్రాత్మక జ్ఞానాన్ని విస్తరించి వారు విద్యా ప్రయోజనాలు పొందే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంలో విద్యార్థులకు మ్యూజియంలో అందించిన రుచికరమైన భోజనం వారికి మరింత స్మరణీయంగా మారిందని, ఈ పర్యటనలో విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి పర్యటనలు విద్యారంగంలో మరింత రాణించేందుకు దోహదపడతాయని తెలిపారు.



**సీజనల్ వ్యాధులు**

# ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

**-ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్**

**మందమర్రి టౌన్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్.**





సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ మండల పరిధిలోని గ్రామ ప్రజలకు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా మండల పరిధిలోని గ్రామం వారీగా పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపుర్, పొన్నారం, మామిడి గట్టు గ్రామంలో పారిశుధ్య పనులను, గ్రామ ప్రజల ఇంటి పరిసరాలను పరిశీలించి డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎంపిడిఓ మాట్లాడుతూ నీటిని రెండు రోజులకు ఒకసారి మార్చుకోవాలని, కొబ్బరి బోండాలు, టైర్లు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇంటి పరిసరాల్లో వుంచకూడదని, కాలువలకు అడ్డంగా రాళ్ళను పెట్టడం వలన నీరు నిలువ ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని గ్రామ ప్రజలకు సూచించి వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- రూరల్ సీఐ శ్రీనివాస్**



**సారంగాపూర్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ పోలీస్ స్టేషన్నును సీఐ శ్రీనివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జులై 1 నుంచి నూతన చట్టాలు అమల్లోకి రానున్నాయని,వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించరాదని,పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## మహారాష్ట్ర వెళ్తున్న వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

**- రూరల్ సిఐ శ్రీనివాస్**




**సారంగాపూర్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం రామ్ సింగ్ తండా వద్ద ఏర్పాటుచేసిన బార్డర్ చెక్ పోస్ట్ ను శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా సరిహద్దు నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తున్న వాహనాలను పరిశీలించారు. చెక్ పోస్టుల వద్ద నిరంతరం పర్యవేక్షణ, వాహన రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు ఇందులో ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ ప్రధాని స్వర్గీయ పివి.నరసింహారావు 103 జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ.. పి వి నరసింహారావు ఒక న్యాయ వాదిగా బహుభాషావేత్త రచయితగా కాంగ్రెస్ పార్టీలో మచ్చలేని నాయకుడిగా భారత దేశానికి తొమ్మిదవ ప్రధానిగా 1991 నుండి 1996 వరకు దేశ ప్రధాని పదవిని అధిష్టించి ఎన్నో సంస్కరణలు తెచ్చినా మొదటి దాక్షిణాత్యుడు ఒకే ఒక తెలుగువాడు పివి.నరసింహారావు అని కొనియాడారు, కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య , జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, సీనియర్ నాయకులు మెట్టా సుధాకర్, పలిగిరి కనకరాజు, కనకం వెంకటేశ్వర్లు, బైరి మల్లేష్ , మోకనపల్లి రామకృష్ణ, మారపల్లి రాజయ్య, గూడ సత్తయ్య, తుంగ వెంకటేష్,రాం సాయి, ప్రకాష్,భాస్కర్ ,మల్లేష్ మహిళా నాయకురాల్లు సునీత, శారద,పుష్ప దీపా, కమల,సృజన,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఆధ్వర్యంలో

## మొక్కలు నాటే కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఖానాపూర్ శాఖ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు బొప్పారావు సత్యవతి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, నాయకులు గోపాల్ రెడ్డి,పరమేశ్వర్ గౌడ్, ఎల్ల రాజేశ్వర్, బాలికల



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో దోమల నివారణ సర్వే

**ఖానాపూర్ టౌన్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో దోమల నివారణ సర్వే నిర్వహించినారు.దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలకు తెలిపినారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, మూత లేని వస్తువులు ఇంటి పరిసరాలలో ఉంచుకోవద్దని తెలిపినారు.ఇంటి పరిసరాల్లో ఉంటే వాటిలో డెంగ్యూ, మలేరియాను కలగజేసే దోమలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ




కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయలలిత, హెచ్ ఈ ఓ రాజు, సూపర్వైజర్ సోము, అంగన్వాడీ టీచర్ మునీంద్ర, ఆశా వర్కర్లు వాణి, వనజ లు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను

## సన్మానించిన కొయ్యల ఏమాజీ

**బెల్లంపల్లి టౌన్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అగ్రసేని నాయకులు , ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి కేంద్ర మంత్రులుగా నియమితులైన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజిగిరి ఎంపీ గా ఎన్నికైన ఈటెల రాజేందర్, అదిలాబాదు ఎంపీ గొడం నగేష్ లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి శుక్రవారం ఢిల్లీలో శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని అభిలషించారు.



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు

## లాభాల్లో వాటాను కేటాయించాలి

**- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం ముందు ధర్నా**

**రామకృష్ణాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా లోని రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి ఎస్ సి సి డబ్ల్యూ యు-ఐఎఫ్టియు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేకంగా కలిసినప్పుడు మీడియా ముందు ఈ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఈ విషయాలపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్




యూనియన్ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు డిప్యూటీ సీ.ఎం. బట్టి విక్రమార్క కి వినతి పత్రాలు ఇవ్వడమైంది.కానీ గత ప్రభుత్వం లాగా మాటలకు పరిమితమై మోసం చేసే విధంగా ఈ ప్రభుత్వం కూడా అలా చేయకుండా



కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇదేవిధంగా సింగరేణి సంస్థకు వేలకోట్ల లాభాలు వచ్చినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా కేటాయించకపోవడం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకోవడమే అనేక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా 10% వాటాను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు. అనంతరం డి వై ఎస్ ఈ (సివిల్) కార్యాలయంలో సివిల్ సూపర్వైజర్ సగ్రమాన్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడిగుట్ట శంకర్, ముత్యాల వెంకటేష్, గజ్జి మల్లేష్, రామిడి రాజన్న,రంజిత్,సంతోష్,ప్రభాకర్, శ్రీనివాస్, అప్పారావు, నాగరాజ్, నర్సమ్మ, రాణి, సుజాత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ డాక్టర్స్ బృందం వారిచే బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు



**రామకృష్ణాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**

బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ హైదరాబాద్ వారు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ నందు శుక్రవారం జరిగిన బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపులో




మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. మనోహర్ సేవ సమితి ప్రెసిడెంట్ సవిత మనోహర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.రమేష్, బసవతారకం ఇండో అమెరికన్



హాస్పిటల్ డాక్టర్స్ బృందం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ఏసీఎంఓ ఉషా రాణి, డాక్టర్స్ స్టాఫ్ అందరు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఎంత ఖర్చు పెట్టడానికి అయిన వెనకాడదు, దానిలో భాగంగానే మనకి ఈ అవకాశాన్ని కల్పించింది. క్యాన్సర్ రాకుండా తగు ఆరోగ్య నియమాలను పాటిస్తూ దానికి సంబంధించిన లక్షణాలలో ఏదైనా అనుమానం వచ్చిన వెంటనే పరీక్షలు చేపించుకొని అది ప్రాణాంతకం కాకముందే నివారించుకోవాలి.కాబట్టి 45 సంవత్సరాల పైబడిన సింగరేణి మహిళా ఉద్యోగులు మరియు ఉద్యోగుల యొక్క మహిళా డిపెండెంట్లు అందరు నిస్సందేహంగా, నిస్సంకోచంగా ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని తెలియజేయడం అయినది.

## రైతుల అవసరాలు తీర్చే దిశగా ముందుకు వెళ్తాం - చైర్మన్ వెంకన్న

**బజార్ హత్నూర్,జూన్28,సూర్య మేజర్ న్యూస్**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంగంలో శుక్రవారం కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సహకార సంగం మండల చైర్మన్ మేకల వెంకన్న పాలక వర్గం సభ్యులు సకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు ఇబ్బంది కలగకుండా వారికి లబం చేకూరేటట్లు చేస్తామని రైతుల అవసరాలు తీర్చే దిశగా ముందుకు వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వామన్ రెడ్డి మరియు సెక్రెటరీ నారయణ గౌడ్ సంగ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

## ❖ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేపట్టవలసిన ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల వలన జిల్లా లోని పట్టణ , గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఆస్తి , ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదలు సంభవించినప్పుడు స్వర్ణ, కడెం, గడ్డెన్నవాగు ప్రాజెక్టులు, అలాగే గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాల గ్రామాలకు ముందస్తు సమాచారం అందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అప్రమత్తం చేయాలని సూచించారు. పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీ లో గత వరదల వలన జరిగిన నష్టం పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసాస్టర్ మేనేజ్మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. రహదారులు, వీధులలో వర్షపు నీరు నిలవకుండా వెంట వెంటనే తొలగించి ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమల వ్యాప్తి నియంత్రించేందుకు ఫాగింగ్ ప్రక్రియను నిరంతరం చేపట్టాలన్నారు. పంచాయితీ రాజ్, మునిసిపల్ యాక్ట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల వలన ఎలాంటి నష్టం వాటిల్లకుండా నియంత్రించేందుకు పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సమాచారాన్ని పోలీస్ వారికి అందించాలన్నారు. ఎలాంటి ఘటనలు సంభవించకుండా రెవిన్యూ, పోలీస్, విద్యుత్, అటవీ, పంచాయితీ, మునిసిపాలిటీ శాఖల సమన్వయముతో చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం నీటి పారుదల శాఖాధికారులు జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులతో సమీక్షిస్తూ ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు పరిష్కరించినవి, ఇంకా పరిష్కారం కానీ వాటిపై తహశీలుదార్లతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ శాఖాధికారి ప్రసాద్, డిఆర్వో భుజంగరావు, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎం పీ డీ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# య్యడి హస్సేన్ హుస్సేన్ స్వాగత తోరణం ప్రారంభోత్సవం



**తలమడుగు,జూన్28,సూర్య మేజర్ న్యూస్**

హస్సేన్ హుస్సేన్ దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచింది అక్కడ ఉన్న మహిమగల హస్సేన్ హుస్సేన్ లకు నా వంతుగా నేను ఏదైనా చెయ్యాలి అని తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సొంత డబ్బులతో స్వాగతం తోరణాన్ని కట్టించడం జరిగింది. దాంతో పాటు ఐ లవ్ రుయ్యాడి





అని సెల్ఫీ పాయింట్ కూడా పెట్టడం జరిగింది. శుక్రవారం విజయ డైరీ రాష్ట్ర మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో శిలాఫలకాన్ని ప్రారంభిస్తూ రిబ్బన్ కట్ చేసి స్వాగత తోరణాన్ని, ఐ లవ్ రుయ్యాడి సెల్ఫీ పాయింట్ ను ఘనంగా ప్రారంభించారు. డప్పుల చప్పులతో యువకులు టపాసులు కాలుస్తూ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆలయ కమిటీ వారు ఓ పండగ వాతావరణం తీసుకొచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ రాష్ట్ర చైర్మన్ లోక భూమారెడ్డి, తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి సంగం ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్, హస్సేన్ హుస్సేన్ దేవస్థానం ప్రధాన కార్యదర్శి మోతే శ్రీనివాస్, మాజి సర్పంచ్ పుండ్రు పోతారెడ్డి, గంగాధర్,గంగన్న, అశోక్ ప్రవీణ్ గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

## మాకు స్మశాన వాటిక కావాలి మహాప్రభో



**బోథ్, జూన్ 28,సూర్య మేజర్ న్యూస్**

మనిషి ఆకరి మజిలీ అది. శాశ్వతంగా ప్రశాంతంగా నిద్రపోయే స్థలమది.. కానీ, ఆ చివరి ప్రయాణంలో చేరే గమ్య స్థలం అక్కడి వారికి కరువైంది. బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ ప్రాంత వాసులకు స్మశాన వాటిక ఒక పెద్ద సమస్యగా మారింది. 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పేద వారికి ఇళ్ళ స్థలాలను మంజూరు చేసింది. అయితే అప్పుడు చనిపోయిన వారి మృత దేహాలను అక్కడికి దగ్గర గా గల బీడు భూమి స్థలం లో కననం చేసేవారు,కాని రాను రాను భూమికి విపరీతమైన ధరలు పెరగడంతో, ఈ స్థలం నాదంటూ ఓ రైతు హద్దులు పాతడంతో ఈ కాలనీవాసులకు స్మశానవాటిక లేకుండా పోయింది. అప్పటి నుండి ఏండ్లు గడుస్తున్నా ఈ కాలనీవాసులకు స్మశాన వాటిక లేకుండా పోయింది. ఈ కాలనీ బోథ్ పట్టణం లో ఒక భాగమైన బోథ్ లో గల స్మశాన నుండి ఈ కాలనీ దాదాపు గా 3 కిలోమీటర్లు ఉండడం తొ ఈ కాలనీ వాసులు చనిపోయిన వారిని కననం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. స్మశాన వాటిక కోసం ఈ కాలాని వాసులు మంత్రుల,ఎమ్మెల్యేల ఎమ్మార్వో ల దృష్టికి ఎన్నోసార్లు తీసుకు వెళ్లిన లాభం లేకుండా పోయింది. ఎన్నోసార్లు ఈ విషయం గ్రామ సభలో లేవనెత్తిన ప్రయోజనం లేకుండా పోయిందని ఈ కాలనీ వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి కైన తమ పై దయతలచి తమ ప్రాంతానికి స్మశానవాటిక కోసం స్థలం ఇప్పించాలని ప్రభుత్వం ను ప్రదేయపడుతున్నారు.

## చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సమాచారం ఇవ్వలేదని నాయకుల నిరసన.

**గుడిహత్నూర్:జూన్,28 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కార్యక్రమానికి గుడిహత్నూర్ 2 వ ఎంపిటిసి కోవ తులసి తహసిల్దార్ కవిత రెడ్డి సమాచారం ఇవ్వలేదని జడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్ వైస్ ఎంపీపీ నాగర్గోజే భరత్ బిజెపి నాయకులతో కలిసి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం తెలిపారు. కార్యక్రమానికి ముందు ఎంపీటీసీకి ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఎమ్మార్వో కవిత రెడ్డి ని జెడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్ ప్రశ్నించారు. అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బిజెపి నాయకులను సముదాయించి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తహసిల్దార్ కవిత రెడ్డికి అన్నారు.





## హామీల అమలులో కాంగ్రేస్ ప్రభుత్వం విఫలం

### - ఎమ్మెల్యే అనీల్ జాదవ్

**గుడిహత్నూర్, జూన్ 28 మేజర్ సూర్య న్యూస్**

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ అన్నారు శుక్రవారం ఎమ్మెల్యే మండలంలో పర్యటించారు తోషం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ గదిని ప్రారంభించారు మండల



కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సైన్స్ ల్యాబ్ గది నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు విద్యార్థులతో కాసేపు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి కుటుంబాలకు ఆడపిల్లల పెళ్ళిలు భారం కాకూడదని తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేంద్రే జ్ఞానోబా, జడ్పిటిసీ పతంగే బ్రహ్మానంద్,వైస్ ఎంపీపీ భారత్, తహసిల్దార్ కవిత రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, తోషం ఎంపిటిసి సాగిర్ ఖాన్, ఎంఈఓ నారాయణమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే శివాజీ, తోషం హెచ్ ఎం గోపాల్ సింగ్ తిలవత్,పీఏసీఎస్ చైర్మన్ ముండే సంజీవ్,నాయకులు తిరుమల గౌడ్ జాదవ్ రమేష్, ఇమ్రాన్ ఖాన్, రవీందర్ నాయక్, తెలంగేమాధవ్, జమీల్,తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలల పై చెర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల టౌన్, జూన్ 28,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఫీజుల రూపంలో తల్లిదండ్రుల రక్తాలను తాగుతున్న కార్పొరేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలి జాతీయ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో కార్పొరేట్ పాఠశాలల దిష్టిబొమ్మ దహణం చేసారు. ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ విద్య సంవత్సరం ప్రారంభమైన తరుణంలో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి యాజమాన్యం వారి ఇష్టానుసారంగా ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుతూ తల్లిదండ్రుల రక్తాన్ని జనగాల్లా తాగుతున్నాయని, దానికి తోడు పుస్తకాలు స్టేషనరీ దుస్తులను విక్రయిస్తూ పాఠశాలను కార్పొరేట్ సూపర్ మార్కెట్ల తయారుచేసి అంగట్లో సర్కుల అమ్మినట్లు విద్యను వ్యాపారం చేసి అమ్ముతున్నారని,కార్పొరేట్ పాఠశాలల దోపిడీ హద్దు అదుపు లేకుండా సాగుతుందని,ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వివరించడం విడ్డూరమని ఇదంతా పూర్తిగా అధికారుల కనసన్నల్లోని జరుగుతుందని, విద్యార్థి సంఘాలుగా మా తరపున ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల పై,పుస్తకాల ధరలపై నియంత్రణ చట్టం చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్,బాలాజీ,నరేష్,రాకేష్,హరీష్,నగేష్ పాల్గొన్నారు.



## ఆన్లైన్లో పంట నమోదు సక్రమంగా జరిగేలా చూడాలి




**బోథ్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం వర్ష కాలం పంట ఆన్లైన్లో నమోదు చేసే కార్యక్రమం మొదలైంది. రైతులు తాము వేసే పంటలను ఆన్లైన్లో నమోదు చేసి ప్రక్రియను పారదర్శకంగా జరపాలని కోరుకుంటున్నారు .ఎందుకంటే ఆన్లైన్లో నమోదు చేసిన సమాచారం ఆధారంగానే రైతులకు ప్రభుత్వం ధ్వార వచ్చే సబ్సిడీ వస్తుంది , సమాచారం లో తప్పులు జరిగితే పంటనష్టం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని రైతులు కోల్పోతారు . గతంలో జరిగిన తప్పులు ఇప్పుడు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ సమాచారం ఆధారంగానే తర్వాత రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో పంట కొనుగోల్లు జరుగుతాయి. దీన్ని అదునుగా తీసుకొని కొందరు దళారులు రైతులకు డబ్బు ఆశ చూపించి తప్పుడు సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. దీంతో దళరులు లాభపడి అటు ప్రభుత్వం, ఇటు రైతులు నష్టపోతున్నారు. అలా జరగకుండా ఆన్లైన్లో పంట నమోదు కార్యక్రమంను సవ్యంగా జరిగేలా చూడాలని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని కోరుతున్నారు.

## పల్లెటూర్లకు పల్లె వెలుగు రావాలి



**బోథ్, జూన్ 28,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో గల అనేక పల్లెటూళ్లకు బస్సు సౌకర్యం పునః ప్రారంభిచాలని ఉదేశ్యంతో నిర్మల్ బస్ డిపో మేనేజర్ శ్రీమతి ప్రణీత రెడ్డిని కలిసిన బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ మాజీ సర్పంచ్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ నాయకులు అనిల్ అప్ప, వి డి సి గంగాధర్, ఎస్.కె ఆబుద్ నిర్మల్ నుండి బోత్ ,మర్లపల్లి , నిగిని వరకు బస్సు నడపాలని కోరారు. ఈ మార్గంలో బస్సు లేకపోవడంతో పాఠశాల పిల్లలకె కాకా 18 గ్రామల ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని,అతి త్వరలోనే బస్సు పునః ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ కి ఆడే గజేందర్ చరవాణిలో మాట్లాడి బస్సు సౌకర్యం అతి తొందరలోనే చేయాలని తెలియజేయగా, డిఎం స్పందిస్తూ తప్పకుండా బస్సులు పునః ప్రారంభిస్తామని పేర్కొన్నాట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## ప్రభుత్వ రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కడెం,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం మద్దిపడగ గ్రామశివారులోని మైసంపేట్, రాంపూర్ పునరావాస గృహాలను ఉట్నూర్ ఐటీడీఏ జేడీఎం భూషణ్, కడెం ఏపీవో మనోహర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి వివిధ రకాల రుణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### -భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి




**భైంసా,జూన్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున "మాదకద్రవ్యాలు- యువతపై ప్రభావం"అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన




విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు.అంతేకాకుండా ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించిన,వాటిని తీసుకున్న చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మాదకద్రవ్యాల వల్ల వినియోగం వల్ల కుటుంబాలు,సమాజం నాశనమయ్యే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.కాబట్టి విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బీడి,సిగరెట్టు,తంబాకు వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముష్కం ప్రసన్నరాణి,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కళాశాల అధ్యాపకులు సుభాష్,సత్యశీల,గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లలోకి చేరిన వరద నీరు,

**వాంకిడి జూన్ 28,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి పలు గ్రామాలలో వరద నీరు ఇల్లలోకి చేరింది. గ్రామాల్లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండనందున వరద నీరు గ్రామాలను చుట్టుముట్టింది. ఇటీవల మండలం గుండా జాతీయ హదారి-363 నిర్మించగా రహదారి గుండా ఉన్న బంబార, గోయేగాం గ్రామాల్లో ఈ పరిస్థితి ఏర్పాడింది. వరద నీరు నాలాల గుండా వెళ్లేందుకు సరైన ప్రణాళికతో రహదారి నిర్మాణం చేయ్యకపోవడంతోనే వరద నీరు గ్రామాల్లోకి చేరుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. బంబార గ్రామంలోని దిశ మోడల్ స్కూల్ ఆవరణలో, అదే గ్రామానికి చెందిన ఖోబ్రగడే వసంత్రావు, శెనిగరపు అనిల్కు చెందిన ఇల్లల్లో మోకాళ్లోతు వరద నీరు చేరింది. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని భాధితులు తెలుపుతున్నారు. దిశా పాఠశాల ఆవరణలో వరద నీటితో నిండటంతో విద్యార్థులకు సెలు లభించింది. గోయేగాం గ్రామంలోనూ పలువురి నివాసాల్లో వరద నీరు చేరి సరుకులు, వస్తువులు పాడైపోయాయి. తహశీల్దార్ రోహిత్ దేశ్పాండే, ఎంపివో ఖాజా అజిజుద్దీన్లు బంబార గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వరద నీరు తొలగించేలా చర్యలు తీసున్నారు.



## అప్పుల బాధతో మనస్తాపానికి గురై వ్యక్తి మృతి

**కడెం,జూన్,28,**

**సూర్య మేజర్ న్యూస్ :**



అప్పుల భాదతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రోజున సాయంత్రం నిర్మల్ జిల్లా కడెం మండలంలో చోటుచేసుకుంది. కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన పసుపుల నర్సయ్య అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు,అప్పుల భాదతో మనస్థాపానికి గురై గ్రామ శివారులో గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య నాగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరాలు వెల్లడించారు.

## మాజీ ప్రధాని నరసింహారావు కి నివాళి



**కడెం,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నరసింహా రావ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహమ్మద్ సలీం షేక్ అన్వర్, నర్సయ్య, రాజు , వేణు , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**వాంకిడి, జూన్ 28,సూర్య మేజర్ న్యూస్,**

గత ప్రభుత్వ హయంలో తీసుకువచ్చిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ రూ. 100116 లతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ హామీని అమలు చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యాక్రమానికి హాజరై మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసువచ్చిందని, ఆ పథకాలతో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు రైతులకు, కార్మికులకు ఎంతో లబ్ది చేకూరిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలుపర్చాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి తగ్గకుండా అమలయ్యేల ప్రజలతో కలిసి పోరాడుతానని అన్నారు. అనంతరం మండలంలోని 76 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండె విమలబాయి, జెడ్పీటీసీ అజేయ్కుమార్, తహశీల్దార్ హిత్, పిఏసిఎస్ చైర్మన్ జబోరె పెంటు, వైస్ ఎంపీపీ రాజ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలోని పలు విభాగాలలో గల రికార్డులను పరిశీలించిన ఎస్పీ డివి శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గల డి సి ఆర్ బి (డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో), ఐటీ కోర్, డిపిఓ పలు



విభాగాల కార్యాలయాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అవిభాగాలలో గల వివిధ రికార్డులను పరిశీలించారు. ప్రతి రికార్డు అప్ టు డేట్ ఉండాలని తెలియజేశారు. కొన్ని రికార్డులు అప్ టు డేట్ లేనందుకు గల కారణాలను అడిగి తెలుసుకుని వాటిని వీలైనంత త్వరగా అప్డేట్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ అధికారులు సిబ్బందికి సంబంధించిన అన్ని సర్వీస్ బుక్కులను, లీవ్ అన్ని రకాల రిజిస్టర్స్ ని పరిశీలించారు. ప్రతిదీ ఆన్లైన్లో అప్ టు డేట్ ఉండాలని తెలియజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ ఏ ఆర్ ( ఆర్మూడ్ రిజర్వ్) హెడ్ క్వార్టర్స్ సందర్శించారు. భరోస సెంటర్ ద్వారా ఇప్పటివరకు రిజిస్టర్ అయిన కేసులను భరోసా సెంటర్ ద్వారా సహాయం పొందిన మహిళలు బాలికల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు గల మోటార్ ట్రాన్స్పోర్ట్ (ఎంటి) ఆర్ఐ ఆఫీస్, ఏ ఆర్ అడ్మిన్ ఆర్ ఐ ఆఫీస్ తనిఖీ చేశారు. బెల్ ఆఫ్ ఆమ్స్ లో గల వివిధ ఆయుధాలను వాటి యొక్క కండిషన్ను అడిగి తెలుసుకున్నారు. ఆయుధాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఎస్ బి సి ఐ రాణా ప్రతాప్, డి సి ఆర్ బి సి ఐ రమేష్, అడ్మిన్ ఆర్ ఐ పెద్దయ్య ఎంటి ఆర్ ఐ అంజన్న, భరత్ భూషణ్, ఏవో శ్రీనివాస్, ఏ-సూపరిండెంట్ ,బి-సూపరిండెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయశాస్త్ర పట్టభద్రుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### - షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, ఆదిలాబాద్ ద్వారా 2024-25 సంవత్సరానికి అర్హులైన షెడ్యూల్ కులాల న్యాయశాస్త్ర పట్టభద్రుల నుండి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జి. సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల పాటు న్యాయపరిపాలన యందు శిక్షణ నిమిత్తం న్యాయాధికారికి జత చేయనున్నట్లు చెప్పారు. శిక్షణ సమయంలో ప్రతినెలా మూడువేల రూపాయల శిక్షణ భృతిని అందించడంతో పాటు, న్యాయశాస్త్ర గ్రంథాలకు, ఇతర ఫర్నిచర్ కొనుగోలు కోసం యాభై వేల రూపాయలు ఒకసారి మాత్రమే మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 39 సంవత్సరాల లోపు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రులు ఈఏపాస్ వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.in లో జులై 06, సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారు సంబంధిత పత్రాలను జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి, ఆదిలాబాద్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. పూర్తి వివరాలకు ఫోన్.నెం. 6281510601ను సంప్రదించాలని తెలిపారు.

## బంజారాలను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకోవాలి

### -బంజారా యువ నాయకులు పండిత్ జాదవ్

**కుబీర్,జూన్ 28,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే బంజారాల యొక్క మనోభావాలను గుర్తించి గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన బంజారాలను మంత్రివర్గంలో తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బంజారా యువ నాయకులు పండిత్ జాదవ్ ట్విట్టర్ ద్వారా విన్నవించారు. అంతేకాకుండా ఒకవేళ మంత్రివర్గంలో బంజారాలను తీసుకొనట్లయితే బంజారా ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు.

## విద్యుదాఘాతంతో మూడు ఆవులు మృతి



**బెల్లంపల్లి, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

విద్యుత్ ఘాతంతో బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామంలో మూడు ఆవులు మృతి చెందిన సంఘటన ఇక్కడ చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గోమాస ప్రకాష్, గోమాస అరుణ్, పట్టి రాజు కి చెందిన మూడు ఆవులు శుక్రవారం గ్రామ శివారులోని పొలాల్లో మేత కు వెళ్లాయి. మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభం విరిగి పడి తెగిన విద్యుత్ తీగను తాకడంతో షాక్ గురై మూడు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. అటుగా వెళ్లిన కొందరు ఘటన విషయాన్ని విద్యుత్శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ సిబ్బంది సందర్శించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో

## బన్న లక్ష్మణ్ దాస్ కు సన్మానం

**కాసిపేట,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్**

అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బన్న లక్ష్మణ్ దాస్ ను అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ...దాస్ చేసిన సేవలు,ఉద్యమాలకు గుర్తింపుగా జాతీయ అవార్డు రావడం మండలానికి గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో జాడి పోషం,పల్లె మల్లయ్య,మద్దివేణి చిన్న భీమయ్య, దాగం మల్లేష్,కొమ్ముల వాపు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గ భీమిని మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు దగ్ధమైన అంబిలపు సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన కన్నెపల్లి మండల ఎంపిపి మాధవరపు సృజన నర్సింగరావు. సుధాకర్ కుటుంబానికి వెంకటాపూర్ సర్పంచ్ దరిశెట్టి వెంకన్న మరియు నర్సింగరావు 15 వేల ఆర్థికసహాయం చేయడం జరిగింది. వారికి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిని మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మరియు మండల ఎంపిటిసిలు మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళపై అసభ్యకరమైన రీతిలో ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష

**కడెం,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల 20వ తేదీన కడెం మండలంలోని ఉప్పెర గూడెం గ్రామానికి చెందిన ఓ మహిళను వెంబడించి ఆమెతో అసభ్యకరంగ ప్రవర్తించి ఇదేంటి అని అడిగిన ఆమె బంధువులపై దాడికి పాల్పడ్డ కేసులో ఆరుగురిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20న ఓ మహిళను 6 గురు యువకులు వెంబడించి అసభ్యకరంగ ప్రవర్తించి ఆమె బంధువులపై దాడికి పాల్పడ్డారని సంబంధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం ఖానాపూర్ మెజిస్ట్రేట్ ముందర హాజరు పరచగ మెజిస్ట్రేట్ జ్యుడిషియల్ రిమాండ్ విధించి జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు.

## ఆకస్మిక తనిఖీల్లో అడ్డగోలు ఇసుక నిల్వలు

**పెంచికల్పేట్ ,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్పేట్ మండలంలోని శుక్రవారం అక్రమంగా ఇసుక దందా చేస్తున్న వారిపై అధికారులు దాడులు నిర్వహించారు. మండలంలో గల వివిధ ప్రాంతాల (బ్రిక్స్) ఇటిక బట్టీలలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను పట్టుకున్నట్లు మైనింగ్ ఏడి గంగాధర్ తెలిపారు. ఇటుక తయారీ కొరకు, అక్రమ రవాణాకు సిద్ధంగా ఉందని అది వేముల మోహన్ వద్ద వంద, మిట్ట రమేష్ వద్ద ఇరవై, సముద్రాల సత్యనారాయణ వద్ద యాభై, రావుల సంతోష్ వద్ద ముప్పై ఐదు లోంకరి రమేష్ వద్ద ఇరవై మొత్తం సుమారు 225 ట్రాక్టర్లకు పైనే ఇసుక నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. ఇసుక రవాణాకు సరైన పత్రాలు లేని ఎడల ఒక ట్రిప్పుకు 1400 చొప్పున డిడి చెల్లించి చూపించాలని లేనియెడల ఇటుక బట్టీలను సీజ్ చేయడం జరుగుతుందని మైనింగ్ అధికారులు పేర్కొన్నారు. ట్రిప్పుకు ఒక్క డిడి చెల్లించి వందల ట్రిప్పులు కొట్టుకుంటున్నారని వనరులను రాక్షించాలిసిన అధికారులే చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అందుకే మండలంలో ఇసుక అక్రమ రవాణా అధికంగా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఇసుక దాడుల్లో రాయల్టీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్ తదితరులు ఉన్నారు.



## రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని చౌరస్తాలోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి



**ముధోల్,జూన్28,సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్లోని నయాబాదీ చౌరస్తా వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ విగ్రహాన్ని చౌరస్తా మధ్యలో ఏర్పాటు చేయాలని ముధోల్ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ను తన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి పనులు జరుగుతుండగా రోడ్డు వెడల్పు కావడంతో అంబేద్కర్ విగ్రహాన్ని మధ్యలో ఏర్పాటు చేయాలని ఎమ్మె ల్యేకు వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మధ్యలో ఏర్పాటు చేసే విధంగా చూస్తానని గ్రామస్తులకు హామీని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దేవోజీ భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్ల బదిలీలు ఉపసంహరించుకోవాలి

### - ఐఎన్టియుసి నాయకులు

**మందమర్రి టౌన్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్.**

ఏఐటీయూసీ యూనియన్ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోరకు ఈపి ఆపరేటర్లను బదిలీ చేయడం అన్యాయమని, ఈపి ఆపరేటర్ల బదిలీలను సింగరేణి యాజమాన్యం ఉపసంహరించుకోవాలని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు యాజమాన్యంపై విరుచుకుపడ్డారు. శుక్రవారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో ఈపి ఆపరేటర్ల డిప్యూటేషన్లను విరమించుకోవాలని కోరుతూ ఓసిపి మేనేజర్ వీరయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలె బదిలీపై ఓసిపి కి వచ్చిన ఈపి ఆపరేటర్లను జూనియర్ పేరిట ఇక్కడి నుండి మణుగూరుకు బదిలీ చేయడం అన్యాయమని, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ నాయకులకు మేలు చేసేందుకే యాజమాన్యం ఈ బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే ఓసిపి లో ఇప్పటికే మ్యాన్ పవర్ తక్కువగా ఉన్నారని, ఈపి ఆపరేటర్లను ఇతర చోట్లకు ఏ విధంగా బదిలీ చేస్తారని ప్రశ్నించారు. కనీసం 60 మంది ఈపి ఆపరేటర్లు ఉండవలసిన ఓసిపి లో కేవలం 46 మంది మాత్రమే ఉన్న విషయం అధికారులకు తెలియకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా మందమర్రి ఏరియాలోని కేకే ఓసిపి నుండి మణుగూరు ఏరియా కు ఈపి ఆపరేటర్లను డిప్యూటేషన్ పై పంపించే ప్రయత్నాలను యాజమాన్యం విరమించుకోవాలని, అధికారులు తమ నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఓసిపి పిట్ కార్యదర్శి సాంబయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల మొలకెత్తిన విత్తనాలు చూసి రైతన్నల మోహంలో ఆనందం

**నిర్మల్ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్**

మృగశిర కార్తె ప్రారంభం తొలకరి జల్లు కురవగానే నిర్మల్ జిల్లా పలు మండలాల్లో రైతులు తమ పంట పొలాల్లో విత్తనాలు నాటారు. అప్పటి నుంచి ఆశించినంతగా వర్షాలు కురువకపోవడంతో



రైతులు కొంత మేరకు ఆందోళన చెందారు. గత రెండు రోజుల కిందట కురిసిన వర్షానికి విత్తనాలు మొలకెత్తడంతో వాటిని చూసిన రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.